ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.15.11.2024 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్య చికిత్స, ఉపాధి అందించడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ NDA ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోది చెప్పారు.
2. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.
3. దేశ వ్యాప్తంగా పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఇందులో రాష్ట్రాల భాగస్వామ్యం కూడా అవసరమని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.
4. సిక్కుల తొలి గురువు గురునానక్ దేవ్ జీ 555వ జయంతిని దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.

**PM-JANJATIYA:**

ఆదివాసీ ప్రజలకి విద్య, వైద్య చికిత్స, ఉపాధి అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని NDA ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోది చెప్పారు. ప్రభుత్వం గిరిజన వర్గాలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిందని, సికిల్ సెల్ వ్యాధి పూర్తిగా నిర్మూలించే ఉద్దేశంతో చర్యలు చేపట్టిం దని చెప్పారు. 700 ఏకలవ్య పాఠశాలలు , గిరిజన పరిశోధనా కేంద్రాలు , విశ్వ విద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని నరేంద్ర మోడీ చెప్పారు. ఈరోజు జన జాతీయ గౌరవ దినోత్సవం సందర్భంగా బీహార్ లోని జమ్ముయి లో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొని

మాట్లాడారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన ధరతీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఉత్సవాలు ఈరోజు నుంచి ఏడాది పాటు జరుగుతాయి. ఆదివాసీల సంస్కృతిని వారసత్వాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఇప్పటికే ఆదివాసి వైద్య సంప్రదాయాలను పరిరక్షించి ప్రపంచ ఆరోగ్య సంస్థల సమన్వయంతో వాటిని మరింత అమల్లోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ప్రధానమంత్రి తెలిపారు. జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ కింద గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి 80,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారని నరేంద్రమోదీ వెల్లడించారు.

NSD

**PRADHAN-HYD:**

దేశ వ్యాప్తంగా ఎలాంటి పొరపాట్లు లేని విధంగా, పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఇందులో రాష్ట్రాల భాగస్వామ్యం కూడా అవసరమని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏర్పాటు చేసిన 2వ ఇన్ సైట్స్ ఫోరంను కేంద్ర మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ.. పరీక్షల్లోఅవకతవకల నివారణకు సంబంధించి ప్రొఫెసర్ రాధా కృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు పలు కోణాల్లో సంస్కరణలను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. అంతకుముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అధ్యాపకులు, నిపుణులు, విద్యార్థులనుద్దేశించి, దేశ ప్రగతిలో పరిశోధన పాత్ర గురించి కేంద్ర మంత్రి ప్రసంగించారు.

NSD

## MAHARASHTRA CAMPAIGNING

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈరోజు థానేలో జరిగిన బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ... బీజేపీ రక్షణ రంగానికి సాధికారత కల్పించిందని , దేశ అంతర్గత భద్రతను పెంచిందని, ఉగ్రవాదంపై సమర్థవంతంగా పోరాడిందని అన్నారు. ఉమ్ ఖేడ్‌లో జరిగిన ర్యాలీలో

సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి అమిత్ షా , హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు.
ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీలు పవిత్రమైనవని ఆయన ఉద్ఘాటించారు. ఉద్ధవ్ ఠాక్రే , శరద్ పవార్, సుప్రియా సూలే వ్యతిరేకించినా వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించాలని నరేంద్రమోదీ కృతనిశ్చయంతో ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశంతో బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అస్తీలో జరిగిన ప్రచార కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నేత , కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ కూడా సతారా , సాంగ్లీ, పూణేలలో ప్రచారం నిర్వహించారు. మరోవైపు, ఈరోజు సాంగ్లీలో జరిగిన ర్యాలీలో ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్ మాట్లాడుతూ , బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటోందని , దీనిని వ్యతిరేకించడానికి సమాన ఆలోచనలు ఉన్న పార్టీలు ఎంవిఎ గొడుగు కింద కలిసి ఉన్నాయని పేర్కొన్నారు.

**NSD**

## DAY GURU NANAK JAYANTI:

సిక్కుల తొలి గురువు గురు నానక్ దేవ్ జీ 555వ జయంతి సందర్భంగా ఈరోజు దే శ, విదేశాలలోని గురుద్వారాలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి . దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఉన్న గురుద్వారాలను అందంగా అలంకరించా రు. ప్రత్యేక గుర్బానీ కీర్తనలు ఆలపించారు. వందలాది మంది అమృత్ సర్ లోని శ్రీహర మందర్ సాహెబ్ లో ఇతర గురుద్వారాలలో విశేష ప్రార్థనలు చేశారు. సిక్కు మత వ్యవస్థాపకుడైన గురునానక్ దేవ్ జీ 1469లో ప్రస్తుతం పాకిస్తాన్లో ని నాన్ కాన సాహెబ్ లో జన్మించారు . భగవంతుడి పట్ల భక్తి , సమానత్వం, ప్రేమ అనే విలువలను ఆయన ప్రబోధించారు. ఈ సందర్భాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు మిఠాయిలు పంచుకుని పండుగ జరుపుకుంటున్నారు. అనేక చోట్ల లంగర్ల ద్వారా అన్నదానాలు కూడా జరుగుతున్నాయి.

NSD

**KISHAN REDDY:**

అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్ప కళా వేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ జరుగుతుందని ఈరోజు విలేకరుల సమావేశంలో మంత్రి చెప్పారు. కవులు, కళాకారులు, విదేశీ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 21న స్టాల్స్ ను , సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారని, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్ మంథన్ ను ప్రారంభిస్తారని కిషన్ రెడ్డి చెప్పారు.

DESK

**INDIA COP29**

అజర్‌బైజాన్‌లోని బాకులో జరిగిన COP 29 సమ్మిట్‌లో వాతావరణ మార్పుల ప్రభావాలు తరచుగా సంభవించే విపత్తుల రూపంలో స్పష్టంగా కనిపిస్తున్నాయని మన దేశం పేర్కొంది. నిన్న జరిగిన CoP29 సదస్సులో వాతావరణ మార్పు కోసం ఆర్థిక వనరుల సమీకరణపై అత్యున్నత స్థాయి మంత్రివర్గంలో భావసారుప్యత గల దేశాల తరపున మన దేశం ఒక ప్రకటన చేసింది. విపరీతమైన వాతావరణ సంఘటనలు చాలా తరచుగా జరుగుతున్నాయని, దీని ప్రభావం ముఖ్యంగా దక్షిణాసియా దేశాల పై పడుతోందని ఆయన పేర్కొన్నారు. వాతావరణ చర్యలపై ఉన్నతమైన ఆశయాలు అవసరమని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలు , ప్రాధాన్యతలను తీర్చడానికి గ్రాంట్లు , రాయితీ ఫైనాన్స్ , రుణ-ప్రేరేపిత మద్దతు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలు 2030 వరకు ప్రతి సంవత్సరం కనీసం 1.3 ట్రిలియన్ డాలర్లను అందించడానికి, సమీకరించడానికి కట్టుబడి ఉండాలని భారతదేశం జోక్యం పునరుద్ఘాటించింది.

**NSD**

**IITF FOR PARIKRAMA**

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 43వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ( IITF) ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను నిన్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

ప్రారంభించారు. విక్షిత్ భారత్ 2047 అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం ఈ ప్రదర్శన జరుగుతోంది. డ్రై ఫ్రూట్స్ , బ్యాగులు, పర్సులు, బూట్లు, బట్టలు, అలంకరణ వస్తువులు , వంటగది ఉత్పత్తులు వంటి వస్తువులతో కూడిన వివిధ స్టాల్‌స్‌ను సందర్శకులు పెద్ద సంఖ్యలో సందర్శి స్తున్నట్లు మా ప్రతినిధి నివేదించారు. ఈరోజు రెండవ రోజున వాణిజ్య కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రదర్శనలో జార్ఖండ్ రాష్ట్రంపై ప్రధాన దృష్టి సారించగా, ఉత్తరప్రదేశ్, బీహార్ భాగస్వామ్య రాష్ట్రాలు గా ఉన్నాయి . అనేక మంది ప్రదర్శనకారులు మన దేశ ఎగుమతి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

**NSD**

## NEW ZEALAND-PROTEST

న్యూజీలాండ్ ఆదిమ జాతి మావోరి తెగల భూములకు సంబంధించిన వివాదాస్పద బిల్లుపై వేలాది మంది ప్రజలు న్యూజిలాండ్ రాజధాని వెల్లింగ్టన్ కు తొమ్మిది రోజుల పాదయాత్ర ప్రారంభించారు. ఈ బిల్లు బ్రిటిష్ పాలకులు , స్వదేశీ మావోరీ జాతి, దేశం మధ్య అనాది ఒప్పందానికి సంబంధించింది. ట్రీటీ ప్రిన్సిపల్స్ బిల్లుకు వ్యతిరేకంగా సుమారు 10,000 మంది ప్రజలు ఈరోజు రోటోరువా పట్టణం గుండా పాదయాత్ర చేశారని న్యూజిలాండ్ పోలీసులు తెలిపారు. ఈ బిల్లు 184 ఏళ్ల నాటి వైతాంగి ఒప్పందాన్ని పునర్వ్యవస్థీకరిస్తుంది. ఇది బ్రిటిష్ వారికి పాలనను అప్పగించినందుకు బదులుగా మావోరీ తెగలకు వారు తమ భూములను నిలుపుకోవడానికి, తమ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం విస్తృత రూపంలో హక్కులు కలిగి వున్న పత్రం. ఈ పత్రం నేటికీ చట్టం రూపంలో అమలులో ఉంది. ఈ చట్టం విధానానికి మార్గనిర్దేశం చేస్తుంది. స్థానిక మావోరీ తెగ ప్రజలు 5.3 మిలియన్ల దేశ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్నారు.

**NSD**

**ANKIT DP-I 15.11.2024**

## FUR. REV DAY PM-JANJATIYA

Prime Minister Narendra Modi has said, NDA government's top priority has been education, treatment and employment for tribal communities and it is evident from its schemes. He said, government has

brought tribal communities to mainstream by varieties of welfare schemes. Mr Modi said, his government is sincerely working to eliminate sickle cell disease, has opened more and 700 eklavya schools, tribal research centres and universities. The Prime Minister was addressing a gathering after unveiling development projects worth over 6,600 crore rupees from Bihar's Jamui district today. Mr Modi said, his government is committed to preserve heritage and culture of tribal community adding that government has preserved traditional and folk medicine of tribal community and now working to streamline it by roping in WHO.

Prime Minister Modi said they have launched PM JANMAN and Dharti Aaba Janjatiya Utkarsh Gram Abhiyan which has given great results by ensuring direct benefits to tribals. He announced that 80,000 crore rupees will be pumped to infrastructure development of tribal villages under the Janjatiya Utkarsh Gram Abhiyan.

Prime Minister thanked President Droupadi Murmu for her insight to devising such initiative for tribal society.

The Prime Minister announced to launch Birsa Munda Gaurav Upvan in tribal dominated districts on the occasion.

He criticised erstwhile governments for not doing justice to country's tribal pride, heritage, culture and tradition. In an apparent attack to Congress party the PM said erstwhile governments tried to undermine the contribution of Birsa Munda, Sido Kanhu and other tribal bravehearts after the freedom, but NDA government changed the outlook which was prevailing.

Modi was in Jamui district to attend a function organised on the 150th birth anniversary of Birsa Munda, which is celebrated as 'Janjatiya Gaurav Divas'.

He unveiled a commemorative coin and postal stamp in honour of Bhagwan Birsa Munda. He also virtually participated in the 'Grih Pravesh' of 11,000 houses built for tribal families under the PM Janjati Adivasi Nyaya Maha Abhiyan (PM-JANMAN).

<><><> **DHARMENDRA/JAMUI/ MAIL/ 1402**

**ANKIT :: HC DP-I 15.11.2024**

**PRADHAN-HYDERABAD**

Union Education Minister Dharmendra Pradhan today said the government is committed for zero-error entrance examinations system for students. Speaking to the media, on the sidelines of the second Insights Forum held by the Indian School of Business (ISB) in Hyderabad this

morning. He said multi dimensional reforms are under examination as recommended by the Dr Radhakrishna committee. He said the National Testing Agency has been instructed to examine them. He also said the the government has also asked states to be partners in the reforms as many of the hold their own entrance examinations.

**( S/B - Dharmendra Pradhan)**

Earlier, he inaugurated the second edition of the ISB Insights Forum, the annual research showcase, at ISB campus. speaking on the occasion, he said the new National Education Policy on its totality should be implemented for making the country Viswaguru and achieve the Developed nation goal of the nation by 2047. He laid emphasis on research in shaping the national progress and make Amrithkal to become leaders of the world by 1047. Elaborating over various welfare programmes, digital India initiatives, the minister said how the Anusandhan National Research Foundation has been promoting research and development and foster a culture of research and innovation.

<><>**M S Lakshmi, Hyderabad, MAIL, 1301 HRS**

**MAHARASHTRA CAMPAIGNING**

In the wake of the Maharashtra assembly elections, campaigns of key leaders from all major political parties are ongoing throughout the state. BJP President JP Nadda said in a public meeting held in Thane today that BJP has empowered the defence sector, increased the internal security of the country and effectively fought terrorism. At a rally in Umrkhed, Senior BJP leader and Union Minister Amit Shah criticized Congress, claiming the party failed to fulfill promises made in Himachal Pradesh, Karnataka, and Telangana. He emphasized that Prime Minister Modi's promises are sacrosanct. Shah also stated that Modi is determined to amend the Waqf Board law despite opposition from Uddhav Thackeray, Sharad Pawar and Supriya Sule. Senior BJP leader and Union Minister, Nitin Gadkari, addressing a campaign in Ashti accused Congress of spreading false propaganda about the BJP intending to alter the Constitution drafted by Dr. Babasaheb Ambedkar. BJP leader Devendra Fadnavis also campaigned in Satara, Sangli and Pune.

On the other hand, speaking at a rally in Sangli, NCP(SP) Chief Sharad Pawar today claimed that the BJP wants to change the constitution and like-minded parties have together under the MVA umbrella to oppose this. Shiv Sena UBT Chief Uddhav Thackery was campaigning in

Chhatrapati Sambhaji Nagar, where he hit out at the ruling NDA and Mahayuti government over the low Minimum Support Price of Soyabean. He assured that the MVA would increase the MSP of Soyabean if the alliance is voted to power.

**C PRARTHNA/MADHURI PANGE/MUMBAI/MAIL/1755 HRS**

**PKM EP-I 15.11.2024**

**IITF FOR PARIKRAMA**

The gates of India's mega fair of business, innovation, and global exchange are now open as the 43rd India International Trade Fair (IITF) has got underway at Bharat Mandapam in New Delhi. The fair was inaugurated yesterday by Union Commerce and Industry Minister Piyush Goyal. The theme for this year is Viksit Bharat at 2047. Our correspondent reports that a large number of visitors were seen visiting different stalls with items as dry fruits, bags, purses, shoes, clothes, decoration items, and kitchen products. The fair is unleashing its dynamic blend of culture, trade, and innovation in full swing on Day-2. This edition's focus state is Jharkhand while Uttar Pradesh and Bihar are the partner states. Several exhibitors are showcasing India's export potential and driving meaningful dialogues with stakeholders.

**PKM EP-II 15-11-2024**

**NEW ZEALAND-PROTEST**

Thousands of people have joined a nine-day march towards New Zealand's capital Wellington over a contentious bill. The bill redefines the country's founding agreement between the British and the Indigenous Māori people. New Zealand police reported that about 10,000 people marched through the town of Rotorua in protest against the Treaty Principles Bill today. The bill passed its first parliamentary reading yesterday. According to media reports, the measure overhauls the 184-year-old Treaty of Waitangi. It is a document granting Māori tribes broad rights to retain their lands and protect their interests in return for ceding governance to the British. The document still guides legislation and policy today. The country's Indigenous Māori people make up about 20 percent of its 5.3-million population.

**<><><>NET/GK/1830 HRS**